# లవ్ జిహాద్ పట్ల అప్రమత్తం చేయాలని జిల్లా ఎస్పీకి వినతి



జిల్లా ఎస్పీ ప్రవీన్ కుమార్‌కి వినతిపత్రం అందజేస్తున్న హిందువాహిని నాయకులు

2 లో..

**నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :** నిర్మల్ జిల్లాలో లవ్ జిహాద్ కార్యక్రమాల పట్ల హిందూ అమ్మాయిలకు అప్రమత్తం చేసి అవగాహన కల్పించాలని హిందూవాహిని రాష్ట్ర సంపర్క ప్రముఖ్ సుంకరి సాయి, హిందూవాహిని విభాగ్ ప్రముఖ్ మందుల వివేక్, బీజేపీ నాయకులు జిల్లా ఎస్పీ సి.హెచ్.ప్రవీణ్ కుమార్‌కి శనివారం రోజు వినతిపత్రం అందజేశారు.


# ఆదిలాబాద్ వార్త



అదిలాబాద్, మంచిర్యాల, అసిఫాబాద్, నిర్మల్,

ఆదివారం 14, మే 2023 8 పేజీలు


## రైతులకు నష్టం వాటిల్లకుండా

# కొనుగోళ్లు

వివరాలు 8 లో..



-జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డి. మధుసూదన్ నాయక్

**మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త**

ప్రభుత్వం ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా మద్దతు ధర చెల్లించి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) డి.మధుసూదన్ నాయక్ అన్నారు. శనివారం జిల్లాలోని జైపూర్ మండలంలోని టేకుమట్లలో ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘం, జైపూర్‌లో డి.సి.ఎం.ఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంచిర్యాల ఆర్‌డివో దాసరి వేణుతో కటిసి ఆకస్మిక తనిఖీ చేశారు.



వివరాలు 2 లో..

## ఎన్నికలలో పోటీకి...

# సిద్ధం

నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారిన వైనం

- సరైన అభ్యర్థి ఉంటే రంగంలోకి దింపే ఆలోచనలో జిడబ్లుపిసి కోర్‌టీం

- గ్రామాల్లో గల్ఫ్ కార్మికుల రాజకీయ మంతనాలు

గల్ఫ్‌లో పనిచేస్తున్న కార్మికులు

**ఖానాపూర్, ప్రభాతవార్త**

ప్రభుత్వం ఎన్నికలలో గల్ఫ్ కార్మికుల కొరకు అనేక హామీలు ఇచ్చి వాటిని అమలు చేయడంలో విఫలం కావడం జరిగిందని గల్ఫ్ కార్మికులు పేర్కొంటున్నారు. దీంతో గల్ఫ్ కార్మికులు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఖానాపూర్ నియోజక వర్గం నుంచి నామినేషన్ వేయడానికి వ్యూహాలు పన్నుతున్నారు. గల్ఫ్ కార్మికులకు సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలు గత 9 సంవత్సరాలుగా అమలుకు నోచుకోవడం లేదని అన్నారు. అధికార బీఆర్ఎస్ పార్టీ గల్ఫ్ కార్మికుల కుటుంబ సభ్యుల దృష్టిలో మోసం చేసిన పార్టీగా భావిస్తున్నారు. ఖానాపూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ప్రతిపక్ష పార్టీలు అయినా కాంగ్రెస్, బీజేపీ, వైఎస్ఆర్‌సిపి, బీఎస్పీ, ఇతర పార్టీలు ప్రజాక్షేత్రం నుంచి వెళ్లి పాద యాత్రలు, ఇతర కార్యక్రమాలు ఎంతగానో చేస్తూ ప్రజలను వారి దృష్టివైపు మళ్లించుకుంటున్నారు.

2 లో..

## పట్టువీడని పంచాయతీ

# సెక్రటరీలు

వివరాలు 3 లో..



- నిర్మల్‌లో 16వ రోజుకు చేరుకున్న పంచాయతీ సెక్రటరీల సమ్మె

**నిర్మల్ ప్రతినిధి, ప్రభాతవార్త :**

నిర్మల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదురుగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న సమ్మె శనివారం 16వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న సమ్మెకు పలు సంఘాల నాయకులు మద్దతు తెలిపారుఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పంచాయతీ సెక్రటరీలు సమ్మె విరమించి విధుల్లో చేరాలని చెప్పడంతో తమ సమ్మెను మరింత ఉధృతం చేస్తూ సమ్మె విరమించేది లేదనిరోజు ఖరాఖండిగా చెబుతున్నామన్నారు.

## ప్రజల మన్ననలు పొందేలా

# విధులు నిర్వహించాలి

జిల్లా ఎస్పి సురేష్‌కుమార్



**దహెగాం , ప్రభాతవార్త :**

ప్రజల మన్ననలను పొందేలా అంకితాభావంతో, శిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పి పి.సురేష్‌కుబార్ అన్నారు. శనివారం దహెగాం పోలీస్‌స్టేషన్‌ను జిల్లా ఎస్పి ఆకస్మీకంగా తనిఖీ చేశారు. పెండింగ్‌లో ఉన్న కేసులను , దర్యాప్తు వివరాలను దహెగాం ఎస్ఐని అడిగి తెలుసుకున్నారు. రోజు వారిగా నమోదు అవుతున్న ఫిర్యాదులను, కేసుల రికార్డులను పరిశీలించారు.

2 లో..

# ఎన్నికలలో పోటీకి సిద్ధం

ఖానాపూర్, ప్రభాతవార్త :

**మొదటి పేజి తరువాయి :** ప్రభుత్వం ఎన్నికలలో గల్ఫ్ కార్మికుల కొరకు అనేక హామీలు ఇచ్చి వాటిని అమలు చేయడంలో విఫలం కావడం జరిగిందని గల్ఫ్ కార్మికులు పేర్కొంటున్నారు. దీంతో గల్ఫ్ కార్మికులు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఖానాపూర్ నియోజకవర్గం నుంచి నామినేషన్ వేయడానికి వ్యూహాలు పన్నుతున్నారు. గల్ఫ్ కార్మికులకు సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలు గత 9 సంవత్సరాలుగా అమలుకు నోచుకోవడం లేదని అన్నారు. అధికార బీఆర్ఎస్ పార్టీ గల్ఫ్ కార్మికుల కుటుంబ సభ్యుల దృష్టిలో మోసం చేసిన పార్టీగా భావిస్తున్నారు. ఖానాపూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ప్రతిపక్ష పార్టీలు అయినా కాంగ్రెస్,



బీజేపీ, వైఎస్ఆర్‌సిపి, బీఎస్పీ, ఇతర పార్టీలు ప్రజాక్షేత్రం నుంచి వెళ్లి పాదయాత్రలు, ఇతర కార్యక్రమాలు ఎంతగానో చేస్తూ ప్రజలను వారి దృష్టివైపు మళ్లించు కుంటున్నారు. కానీ గల్ఫ్ కార్మికుల భవిష్యత్తు ఎలా ఉండాలనో నిర్ణయించుకోండి అనే మాటతో గల్ఫ్ కార్మిక కుటుంబాలు ముందుకు వస్తు న్నాయి. ఖానాపూర్ నియోజకవర్గంలో బలమైన పార్టీలను ఎదుర్కొని కనీస ఖర్చులతో రాజకీయ అధికారం కోసం గల్ఫ్ కార్మికులు ఆలోచన చేస్తున్నారు. పసుపు బోర్డు తరహాలో గల్ఫ్ సంపూర్ణ ఎన్నారై పాలసీ సాధన కోసం ఎన్నికలను ఎత్తుగడగా ఉపయోగిస్తూ గల్ఫ్ ప్రభావిత అసెంబ్లీ నియోజకవర్గమైన ఖానాపూర్‌లో సరైన వ్యక్తిని చూసి నామినేషణ్ వేయాలని గల్ఫ్ వర్కర్స్ ఆలోచిస్తున్నట్లు సమాచారం. గల్ఫ్ కారఇ్మకులు వారి ఎన్నారై పాలసీ సాధన కోసం గత కొన్ని సంవత్సరాల క్రితం పాదయాత్రలు చేసిన విషయం అందరికి తెలిసిందే. ఆ విషయాలను దృష్టిలో ఉంచుకుని కొంతమంది ప్రముఖులు ఇంటెలిజెన్స్ ద్వారా సర్వే నిర్వహించగా నియోజక వర్గంలో సుమారుగా 30 వేలకు పైచిలుకు వరకు గల్ఫ్ కార్మికుల కుటుంబాల ఓట్లు ఉండవచ్చుని అంచనాలకు రావడం జరిగింది. తద్వారా ఉమ్మడి ఆదిలాబాద్ లోని ఖానాపూర్ నియోజకవర్గం నుంచి గల్ఫ్ జిడబ్లుఏసి నాయకులు పోటీ చేసే అవకాశాలు ఉన్నాయి.

**గల్ఫ్ కుటుంబాల ఓటు బ్యాంక్...**

నియోజకవర్గం నుంచి యూఏఈ, కత్తర్, ఒమాన్, బేరన్, సౌదీ, కువైట్ వంటి పలు గల్ఫ్ దేశాలకు వెళ్లి ఉపాధి పొందుతున్న వారు ఖానాపూర్ నియోజకవర్గంలో వేల సంఖ్యలో ఉన్నారు. వారి కుటుంబ సభ్యులను కలుపుకుంటే సుమారుగా 30 వేలకు దగ్గర్లో వారి ఓటుబ్యాంక్ ఉండే అవకాశం ఉంది. గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి చివరి బడ్జెట్‌లోనూ ప్రభుత్వం నిధులు కేటాయించలేదు. పంజాబ్ రాష్ట్రంలో చనిపోయిన రైతులకఉ ఆర్థికసాయం చేసిన సీఎం కేసీఆర్ స్వరాష్ట్రంలో గల్ఫ్ మృతులకు ఎలాంటి సహాయం చేయలేక పోయారు. గల్ఫ్ సంక్షేమ బోర్డుతో పోలిన సమగ్ర ఎన్నారై పాలసీ సంక్షేమానికి ఏటా 500 కోట్ల రూపాయల బడ్జెట్ గల్ఫ్ మృతుల కుటుంబాలకు 5 లక్షల సాయం అనే ప్రధాన హామీలను సీఎం కేసీఆర్ విస్మరించారని కార్మికులు అంటున్నారు. రాష్ట్ర



ప్రభుత్వం అధికారం చేపట్టి 9 సంవత్సరాలు గడిచినా కార్మికులకు ఇప్పటి వరకు ఇచ్చినమాట నెరవేర్చకపోవడంతో గల్ఫ్ కార్మికులు గల్ఫ్ జేఏసీగా ఏర్పడి వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గం నుంచి నామినేషన్ వేసి పోటీచేసే ఆలోచనలో ఉన్నామంటున్నారు కార్మికులు.

**ఎన్ఆర్ఐ పాలసీనే ధ్యేయంగా అడుగులు వేస్తున్నాము**

– దొనికెని కృష్ణ జిడబ్ల్యుఏసి అధ్యక్షుడు

తెలంగాణ రాష్ట్రంలో వివిధ నియోజకవర్గాల నుంచి జిడబ్ల్యుఏసి తరపున పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నాం. ప్రధాన పార్టీలను ఎదుర్కొన్ని విజయం సాధించే దిశగా గల్ఫ్ కార్మిక కుటుంబాలు కృషిచేయాలి. వచ్చే ఎన్నికల్లో కొన్ని స్థానాల నుంచి విజయం సాధించి అసెంబ్లీలో ఎన్నారై పాలసీని తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తాం.

## లవ్ జిహాద్ పట్ల అప్రమత్తం చేయాలని
# జిల్లా ఎస్పీకి వినతి

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :



**మొదటి పేజి తరువాయి :** నిర్మల్ జిల్లాలో లవ్ జిహాద్ కార్యక్రమాల పట్ల హిందూ అమ్మాయిలకు అప్రమత్తం చేసి అవగాహన కల్పించాలని హిందూవాహిని రాష్ట్ర సంపర్క ప్రముఖ్ సుంకరి సాయి, హిందూవాహిని విభాగ్ ప్రముఖ్ మందుల వివేక్, బీజేపీ నాయకులు జిల్లా ఎస్పీ సి.హెచ్.ప్రవీణ్ కుమార్‌కి శనివారం రోజు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్మల్ పట్టణంలో జరుగుతున్న లవ్ జిహాద్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ఓ కళాశాలలో చదువుతున్న అమ్మాయిపట్ల ఒక ముస్లిం యువకుడు శారీరకంగా, మానసికంగా ఇబ్బందికి గురిచేస్తున్న వ్యక్తిపట్ల కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. హిందూ అమ్మాయిలకు మాయ మాటలు చెప్పి మతం మార్చడమే లక్ష్యంగా లవ్ జిహాద్ కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. కావున వీటిపట్ల హిందూవులకు అవగాహన కల్పించాలని జిల్లా ఎస్పీ ప్రవీణ్ కుమార్‌కు విన్నవించారు. ప్రతీ హిందువు కేరళ స్టోరీ వంటి చిత్రం హిందువులు చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మెడిసెమ్మ రాజు, దళితమోర్చా జిల్లా అధ్యక్షులు రాచకొండ సాగర్, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి అమరవేణి నర్సాగౌడ్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు ఆకుల కార్తీక్, అసెంబ్లీ కన్వీనర్ కొండాజీ శ్రావణ్, పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లం భాస్కర్, ఒడ్నం రాజులు పాల్గొన్నారు.

## ప్రజల మన్ననలు పొందేలా
# విధులు నిర్వహించాలి

దహెగాం , ప్రభాతవార్త :



**మొదటి పేజి తరువాయి :** ప్రజల మన్నలను పొందేలా అంకితాభావంతో, శిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పి పి.సురేష్‌కుబార్ అన్నారు. శనివారం దహెగాం పోలీస్‌స్టేషన్‌ను జిల్లా ఎస్పి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పెండింగ్‌లో ఉన్న కేసులను , దర్యాప్తు వివరాలను దహెగాం ఎస్ఐని అడిగి తెలుసుకున్నారు. రోజు వారిగా నమోదు అవుతున్న ఫిర్యాదులను, కేసుల రికార్డులను పరిశీలించారు. సిబ్బందితో మాట్డాడి వారి విధుల గుర్తించి అడిగారు. స్టేషన్ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. రిసెప్షన్ కౌంటర్‌లో స్వీకరించిన ఫిర్యాదు అనంతరం నమోదు చేసిన రిసెప్షన్ డైరీని పరిశీలించారు. ఈ సందర్బంగా ఎస్పి మాట్లాడుతూ విధుల పట్ల అంకితభావంతో ఉండాలని, ప్రజలకు ఎళ్లప్పుడూ అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. అనుమానిత వ్యక్తులు ఎప్పుడు కనిప్పించిన వెంటనే తనిఖీ చేయాలని సూచించారు. అక్రమ మార్గంలో ఎటువంటి అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడకుండా పటిష్టంగా పెట్రోలింగ్ నిర్వహించాలని పేర్కొన్నారు. సైబర్ నేరాల నియంత్రతణ గురించి గ్రామాలలో ప్రజలకు, యువకులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతంలో పోలీస్ స్టేషన్ ఉండడం వల్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానితులు ఎవరైనా కనిపిస్తే విచారించాలని, సరిహద్దు ప్రాంతాలలో అనుమానితుల కదలికల పై దృష్టి పెట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్ డీఎస్పి కరుణాకర్, కాగజ్‌నగర్ రూరల్ సీఐ నాగరాజు, దహెగాం ఎస్ఐ సనత్‌కుమార్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కర్ణాటకలో కాంగ్రెస్ గెలుపు పట్ల సంబరాలు

చందుర్తి, ప్రభాతవార్త :



కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీతో విజయం సాధించడం పట్ల చందుర్తి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి, జడ్పీటీసీ నాగం కుమార్ ఆధ్వర్యంలో శనివారం స్వీట్లు పంపిణీ చేసి టపాసులు పేల్చి సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి మత రాజకీయాలను ప్రజలు విశ్వసించలేక తిప్పి కొట్టారన్నారు. తెలంగాణలో సీఎం కేసీఆర్ అమలు కానీ హామీలపై, బిజెపి మత రాజకీయాలను తిప్పికొట్టి కాంగ్రెస్ అధికారంలోకి తీసుకువస్తామని ధీమా వ్యక్తం చేశారు. కర్ణాటకలో బిజెపి మత రాజకీయాలను తిప్పికొట్టి కాంగ్రెస్‌ను అక్కడ ప్రజలు గెలిపించారన్నారు. కర్ణాటకలో లాగే ఐక్యంగా ఉండి తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి తీసుకువస్తామన్నారు. తెలంగాణలో కూడా కర్ణాటక ఫలితాలే ఉత్పన్నమ వుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మర్రిగడ్డ సర్పంచ్ నేతికుంట జలపతి, జోగాపూర్ ఎంపిటిసి మ్యాకల గణేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సంతపూరి బాలు, నాయకులు బొజ్జ మల్లేశం, ఇందూరి మధు, పులి సత్యంగౌడ్, రాజశేఖర్‌గౌడ్, ప్రసాద్, కనకరాజు, గొట్టె ప్రభాకర్, దారం చంద్రం, బాణాల రవీందర్‌రెడ్డి, దూది శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 24 గంటల్లో విధుల్లోకి తీసుకోకపోతే
# పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం

**- మండల యాదవ సంఘం అధ్యక్షుడు బండి దేవేందర్ యాదవ్**

తంగళపల్లి, ప్రభాతవార్త :



తంగళపల్లి మండల కేంద్రంలో యాదవ సంఘం మండల అధ్యక్షుడు బండి దేవేందర్ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం యాదవ సంఘం నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బండి దేవేందర్ యాదవ్ మాట్లాడుతూ ఎస్ఐ అనిల్ యాదవ్‌ను సస్పెండ్ చేయడం కరెక్ట్ కాదని పేర్కొన్నారు. నిజానిజాలు తెలుసుకోకుండా ఓ అధికారిని సస్పెండ్ చేయడం ఏంటని ప్రశ్నించారు. విచారణ చేయకుండా విధుల నుండి తొలగించడం హేయమైన చర్య అని మండిపడ్డారు. ఎస్ఐ అనిల్ జగిత్యాల జిల్లాలో పనిచేసిన మంచి పనులు అక్కడి ప్రజలందరికీ తెలుసని వెల్లడించారు. అలాంటి వ్యక్తిని నిర్దాక్షిణ్యంగా సస్పెండ్ చేయడం సరికాదని, యాదవులను అణచివేసే కుట్రలు చేస్తే సహించేది లేదని తెలిపారు. ఎస్ఐ అనిల్‌ను 24 గంటల్లో విధుల్లోకి తీసుకోవాలని లేకుంటే పల్లె నుండి పట్నం దాక పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో మండల యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి మందాటి తిరుపతి యాదవ్, మోతె మహేష్ యాదవ్, బండ అంజయ్య యాదవ్, కోశాధికారి గోగు మల్లేష్ యాదవ్, వర్కల మల్లేష్ యాదవ్, తిరుపతి యాదవ్, శ్రీనివాస్, దొంతుల చంద్రం యాదవ్, సాయి యాదవ్, బొప్పన కరుణాకర్ యాదవ్, జక్కుల కొమురయ్య యాదవ్, సింగర్‌వేణి లచ్చయ్య యాదవ్, భాస్కర్ యాదవ్ తదితరులు ఉన్నారు.

# పట్టువీడని పంచాయతీ సెక్రటరీలు

**- నిర్మల్‌లో 16వ రోజుకు చేరుకున్న పంచాయతీ సెక్రటరీల సమ్మె**

*నిర్మల్ ప్రతినిధి, ప్రభాతవార్త :*



నిర్మల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదురుగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న

సమ్మె శనివారం 16వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న సమ్మెకు పలు సంఘాల నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పంచాయతీ సెక్రటరీలు సమ్మె విరమించి విధుల్లో చేరాలని చెప్పడంతో తమ సమ్మెను మరింత ఉధృతం చేస్తూ సమ్మె విరమించేది లేదనిరోజు ఖరాఖండిగా చెబుతున్నామన్నారు. సమస్యలు పరిష్కరించే వరకు సమ్మెను విరమించేది లేదన్నారు. ప్రభుత్వం వారిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్‌తో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు రాష్ట్ర వ్యాప్తంగా గత కొన్ని రోజులుగా వివిధ రూపాల్లో చేస్తున్న సమ్మెను పలు సంఘాల నాయకులు మద్దతుగా నిలుస్తున్నారన్నారు. ప్రభుత్వం ఇటువంటి బెదిరింపు చర్యలకు గురిచేసినా తమ సమస్యలు పరిష్కారం కానంత వరకు కదిలేది లేదన్నారు. తమను ఇప్పుడైనా ప్రభుత్వం రెగ్యులరైజేషన్ జీవో ఇవ్వాల్సిందిగా డిమాండ్ చేశారు. ప్రభుత్వం నుంచి స్పష్టమైన జీవో ఇచ్చేంత వరకు సమ్మెను విరమించే ప్రసక్తే లేదని అన్నారు. ఈ కార్యక్రమలో జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, ప్రవీణ్, రవి వర్మ, సుధాకర్, నరేష్, వెంకటేష్, శ్రీనివాస్, సంధ్యారాణి, భాగ్యలక్ష్మి, రాణి, తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**- పీఏసీఎస్ చైర్మెన్ ఆమెడ దేవేంధర్‌రెడ్డి**

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పీఏసీఎస్ చైర్మెన్

ఆమెడ దేవేంధర్ రెడ్డి అన్నారు. శనివారం రోజు ఆయన భైంసా మండలంలోని తిమ్మాపూర్, వానల్‌పాడ్ గ్రామాలలో గల మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పంటలు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తూ రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. రైతుల సంక్షేమం కోసం రైతుభీమా, రైతుబంధు, 24 గంటల ఉచిత కరెంటు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మెన్ చాకేటి లస్మన్న, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భూమారెడ్డి, మాజీ మార్కెట్ కమిటి డైరెక్టర్ ఆనంతుల సంతోష్, నాయకులు సోలంకి భీమ్‌రావు పటేల్, గణేష్ పటేల్, రాంకుమార్, బొర్రోల్ల శ్రీనివాస్, బొర్రోల్ల గోపి, రమేష్, ధర్మగౌడ్, మహేంధర్ పటేల్, సుధాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ విత్తనాలపై రైతులకు అవగాహన



*పెంబి, ప్రభాతవార్త :*

సరైన విత్తనాన్ని సరైన సమయంలో నేలలో నాటినప్పుడే మంచి దిగుబడి సాధ్యమవుతుందని ఇటిక్యాల వ్యవసాయ విస్తరణ అధికారి రాజ్ కుమార్ అన్నారు. కిష్టునాయక్ తాండలో రైతులకు విత్తన కొనుగోలు సమయంలో జరిగే మోసాల గురించి అవగాహన కల్పించారు. విత్తన కొనుగోలు సమయంలో రైతులందరూ తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. పొరపాటున రైతులు కల్తీ విత్తన వ్యాపారుల మాయమాటలలో పడి కల్తీ విత్తనాలు సాగు చేసినట్లయితే పంట కాలంలో పెట్టిన పెట్టుబడి మొత్తం వృధాగా మారి దిగుబాడి రాక ఆర్థికంగా రైతులు ఇబ్బందులు పడాల్సి వస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు వ్యవసాయ, పోలీసుశాఖలు నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నట్లు తెలిపారు. ఎవరైనా విత్తన వ్యాపారులు, గ్రామాలలో తిరుగుతూ అతి తక్కువ ధరకు నాణ్యమైన విత్తనాలు అందిస్తామని రైతులను సంప్రదించినట్లయితే వారి సమాచారాన్ని వ్యవసాయ, పోలీసుశాఖ అధికారులకు తెలియజేయాలని కోరారు. వ్యవసాయ శాఖ నుంచి లైసెన్స్ పొందిన విత్తన వ్యాపారుల దగ్గరే నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేసి రైతులు రశీదు కూడా తీసుకోవాలని తెలిపారు.

# జనార్ధన్‌ను సన్మానించిన మై హార్ట్ ఫ్రెండ్స్ గ్రూపు సభ్యులు

*ఖానాపూర్, ప్రభాతవార్త :*

ఖానాపూర్ బస్టాండ్ ఆవరణలో గత తొమ్మిది సంవత్సరాల నడుంచి ప్రతీ వేసవి కాలంలో తన సొంత డబ్బులతో ఉచితంగా అంబలి పంపిణీ చేస్తున్న ఖానాపూర్ పట్టణంకు చెందిన డాకుమెంట్స్ రైటర్ పల్లికొండ జనార్ధన్‌ను హై హార్ట్ ఫ్రెండ్స్ గ్రూపు సభ్యులు శనివారం రోజున ఖానాపూర్ బస్టాండ్ ఆవరణలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రూపు సభ్యులు మాట్లాడుతూ ప్రతీరోజు బస్టాండ్‌కు వచ్చిపోయే ప్రయాణీకులతో పాటు ఖానాపూర్ పట్టణంకు చెందిన 1000 మంది ప్రజలకు తన సొంత డబ్బులతో అంబలితోపాటు ఖానాపూర్ బస్టాండ్ ఆవరణలో కూలింగ్ వాటర్ ఫ్రిడ్జ్ ఏర్పాటు చేస్తారని, ఇది చాలా అభినందించదగినదని గ్రూపు సభ్యులు తెలిపారు. డబ్బులు ఉన్నవారు కూడా ఇటువంటి సేవా కార్యక్రమాలు చేయడం లేదని, కాని సాధారణ జీవనం గడుపుతున్న వ్యక్తి ఇలా సామాజిక సేవలు చేస్తూ ఇతరులకు స్ఫూర్తిగా నిలుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మై హార్ట్ ఫ్రెండ్స్ గ్రూపు సభ్యులు మడిగెల గంగాధర్, కాలేరి భూమేశ్వర్, వాల్గోట్



కిషన్, అమరవేణి రవీంధర్‌గౌడ్, చిలువేరి వెంకట్‌రాములు, ప్రయాణీకులు పాల్గొన్నారు.

# 15 నుండి ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభించాలి

*ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :*

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని ప్రభుత్వ, ప్రభుత్వ రంగ, ప్రైవేటు కళాశాలల్లో ఇంటర్మీడియెట్ అడ్మీషన్ల ప్రక్రియ 15వ తేదీ నుండి ప్రారంభించాలని జిల్లా మాధ్యమిక విద్యాధికారి, శ్రీధర్‌సుమాన్ ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఇంటర్ విద్య కార్యాలయం నుండి కళాశాలల ప్రిన్సిపాళ్లతో జూమ్ సమావేశం నిర్వహించారు. ఇంటర్మీడియెట్ బోర్డు ఆదేశాల మేరకు పరీక్ష ఫీజులు, రెమీడియల్ తరగతులు, అడ్మిషన్లు తదితర అంశాలపై పలు సూచనలు చేశారు. 2023-24 విద్యా సంవత్సరంనకు గాను అఫిలియేషన్, పూర్తయిన కళాశాలలు



నిర్ధారిత పరిమితి మేరకు అడ్మీషన్లు నిర్వహించాలని అన్నారు. పదో తరగతి పరీక్ష ఫలితాలు ప్రకటించిన నేపథ్యంలో అంతర్జాలం ద్వారా తీసుకున్న మెమోల ఆధారంగా ప్రిన్సిపాళ్ల అడ్మిషన్ ప్రక్రియ ప్రారంభించాలని, అధ్యాపకులు అన్ని గ్రూపులకు సరిపడా సంఖ్యలో అడ్మీషన్లకై కృషిచేయాలని కోరారు. ఇంటర్ బోర్డు ఆదేశాల మేరకు కళాశాల ప్రిన్సిపాళ్ల వెంటనే తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

# నిర్మల్ వార్త



## బస్సు సౌకర్యం కల్పించాలి

*ఖానాపూర్, ప్రభాతవార్త :*



ఖానాపూర్ నుంచి జన్నారం, మంచిర్యాల వైపుగా వెళ్లే ప్రయాణీకులు సాయంత్రం 6 దాటితే బస్సు సౌకర్యం లేక ఇబ్బందులకు గురవుతున్నారు. కడెం వరకు వెళ్లాలంటే కూడా బస్సు లేక ఇబ్బంది పడుతున్నామని ప్రయాణీకులు పేర్కొంటున్నారు. సాయంత్రం 6 తర్వాత మంచిర్యాల వరకు కాకున్నా జన్నారం వరకు అయిన రెండు బస్సులు నడిపితే బావుంటుందని వారు అంటున్నారు. ప్రయాణీకులు సాయంత్రం సమయాల్లో ప్రవేటు వాహనాలు సైతం సరిగా అందుబాటులో లేక ఇబ్బందులకు గురవుతున్నామంటున్నారు. ఈ విషయాన్ని గమనించి ఆర్టీసీ అధికారులు సాయంత్రం సమయాల్లో రెండు ట్రిప్పులు కడెం వరకు లేదా జన్నారం వరకు నడిపితే బాగుంటుందని ప్రయాణీకులు కోరుతున్నారు.

## ఆబ్కారీశాఖ దాడులు

**- పట్టుబడిన బెల్లంపానకం**

*పెంబి, ప్రభాతవార్త :*



పెంబి మండలంలో ఆబ్కారీశాఖ అధికారులు సీఐం సంపత్ కృష్ణ ఆధ్వర్యంలో ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడులలో మండలంలోని పెంబి తండా గ్రామంలో ఓ వ్యక్తి పులియబెట్టిన 50 మిల్లీలీటర్ల బెల్లం పానకంను స్వాధీనం చేసుకుని ధ్వంసం చేసినట్లు ఆబ్కారీ సీఐ సంపత్ కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆబ్కారీశాఖ అధికారులు పాల్గొన్నారు.

## గర్భిణీలు పోషకాహార పదార్థాలు తీసుకోవాలి

*ఖానాపూర్, ప్రభాతవార్త :*



గర్భిణీలు పోషకాహార పదార్థాలను తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని ఆరోగ్య సిబ్బంది జయ లలిత అనానరు. మస్కాపూర్ గ్రామంలో వ్యాధి నిరోధక టీకాల అవగాహన కార్యక్రమంలో భాగంగా అనేమియా సే ముక్త్ నిర్మల్ కార్యక్రమాన్ని వారు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రతీ ఒక్క మహిళా 11.5 గ్రాముల రక్తం కలిగి ఉండాలని, అందుకు ఐరన్ ఎక్కువగా లభించు ఆహార పదార్థాలను ఎక్కువగా తినాలని, పల్లీలు, బెల్లం, ఆకు కూరలు, చిరుధాన్యాలు లాంటివి ఎక్కువగా తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే నార్మల్ డెలివరీకి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని వారు కోరారు. సాధారణ ప్రసవాలపైన వారు గర్భిణీలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమలో ఆరోగ్య బోధకులు జయ లలిత, యోస్తిన, రజిత, మనీష, సోని, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆమ్ ఆద్మీపార్టీ కార్యవర్గం ఎన్నిక

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

నిర్మల్ జిల్లా కేంద్రంలో ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కోఆర్డినేటర్(కన్వీనర్) సయ్యద్ హైదర్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని శనివారం రోజు ఎన్నుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నిర్మల్ టౌన్ కో ఆర్డినేటర్‌గా ద్యావరశెట్టి రవీంధర్, నిర్మల్ జనరల్ సెక్రటరీగా పట్నం సాయికుమార్, కో కోఆర్డినేటర్‌గా తబ్రేజ్, అలాగే టౌన్ సెక్రటరీగా అల్తాఫ్ రాణా, టౌన్ ఆర్గనైజేషన్ సెక్రటరీగా షైక్ యాకీన్‌లకు జిల్లా కన్వీనర్ సయ్యద్ హైదర్ పార్టీ పదవులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఆమ్ ఆద్మీ పార్టీ నిర్మల్‌టౌన్‌లో ఎన్నుకోవడం మాకు సంతోషంగా ఉందని, పార్టీ బలోపేతానికి కృషిచేస్తామని నూతనంగా ఎన్నుకోబడిన సభ్యులు పేర్కొన్నారు.

# కర్ణాటకలో కాంగ్రెస్ విజయంపై సంబరాలు

**దండేపల్లి, ప్రభాతవార్త**



కర్ణాటక రాష్ట్రంలో జరిగిన అసెంబ్లి ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ భారీ విజయం సాధించిన సందర్భంగా దండేపల్లి మండల కేంద్రంలో డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో శనివారం ర్యాలీ నిర్వహించి బాణసంచ పేల్చి స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షురాలు సురేఖ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి అఖండ మెజార్టీ ఇచ్చిన కర్ణాటక ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. బిజేపి చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు నచ్చక కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టడం శుభపరిణామం అన్నారు. ఈ ఏడాది అఖరిలో తెలంగాణ రాష్ట్రంలో జరిగే అసెంబ్లి ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో కూడా కాంగెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. దక్షిణ భారతదేశంలో కాంగ్రెస్ పార్టీ బలం పుంజుకుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్జిపిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గడ్డం త్రిమూర్తి,ఎంపిటీసీ సభ్యులు ముత్యాల శ్రీనివాస్, నాయకులు వనపర్తి రవి, చెట్ల రమణ, ఇప్ప రవీందర్, ముద్దసాని వేణు, కారుకూరి సత్యం, కటుకూరి రాజన్న, బొలిశెట్టి లక్ష్మీనారాయణ, గుట్ల మహేందర్, బత్తుల రమేష్, బొప్పిడి మురళీకృష్ణ, దాసరి ప్రేమ్‌చంద్, కొత్త ధర్మయ్య, లక్కాకుల సుజన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ కాలేజ్ టాపర్‌గా మారుమూల గ్రామ విద్యార్థి

**జన్నారం, ప్రభాతవార్త**



మారుమూల గ్రామ విద్యార్థి ఇంటర్‌లో నారాయణ కాలేజ్ టాపర్‌గా నిలిచాడు. జన్నారం మండలంలోని మారుమూల గ్రామమైన కవ్వాల్‌కు చెందిన మెరుగు నితీష్‌గౌడ్ ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో 989 మార్కులు సాధించి హైదరాబాద్‌లోని నారాయణ కాలేజ్‌లో ప్రథమ స్థానంలో నిలిచాడు. ఈ సందర్భంగా శుక్రవారం రోజున కవ్వాల్ గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ సర్పంచ్ లక్ష్మీబాయి, మాజీ ఉపసర్పంచ్ ఫజల్ ఖాన్‌లు, గ్రామస్థులతో కలిసి నితీష్ గౌడ్‌కు సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఫజల్ ఖాన్ మాట్లాడుతూ మెరుగు నితీష్ గౌడ్ ఏజెన్సి గ్రామమైన కవ్వాల్ గ్రామంలో పుట్టి హైదరాబాద్‌లోని నారాయణ కలేజ్ టాపర్‌గా నిలవడం మా గ్రామానికి చాలా గర్వంగా ఉందని అన్నారు. భవిష్యత్తులో ఇంకా ఉన్నతమైన విద్యను చదివి పై సౌథయిలో స్థిరపడాలని గ్రామానికి మంచి పేరు తీసుకురావలని అదేవిధంగా ఇక్కడ ఉన్న యువత నితీష్‌ను ఆదర్శంగా తీసుకొని అందరూ భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు పోడెటి మల్లేష్ గౌడ్, సత్య గౌడ్, గ్రామ పెద్దలు షాకిర్ అలీ, రాజలింగు, ముత్తయ్య, ఆర్ఎంపి వైద్యులు విష్ణు, రాగుల వెంకటేష్, సంతోష్, తుడుం రాజలింగు, నీలం బద్రి, రాజాం, సత్తయ్య, వైశ్యసంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లిలో బీఆర్ఎస్ నాయకుల సీఎం రిలీఫ్ ఫండ్ స్కాం

**బెల్లంపల్లి, ప్రభాతవార్త**

మంచిర్యాల జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ రత్నం ప్రదీప్ మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా బెల్లంపల్లిలో సోషల్ మీడియాలో సీఎం రిలీఫ్ ఫండ్ అవినీతి జరిగింది అనే వార్త చక్కర్లు కొడుతుంది. ఈ విషయం పై వెంటనే సంబంధిత అధికారులు కలెక్టర్, ఆర్డివో వెంటనే సమగ్ర విచారణ జరిపించి అవినీతికి పాల్పడిన నాయకులు గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని, ఆసుపత్రి బిల్ కట్టలేని పేద ప్రజలు ఎంతో మంది పిట్టల్ల రాలిపోతున్నారు. రోజు రోజుకు పెరుగుతున్న మెడికల్ మాఫియా వాళ్ల ఎంతో మంది పేద ప్రజలు అప్పుల పాలు అవుతున్నారు. అవి కట్టలేక ఆత్మహ్యలు కూడా చేసుకుం టున్నారు. అలాంటి వాళ్ళకి రావాల్సి న సీఎం రావాల్సి న సీఎం రిలీఫ్ ఫండ్‌ని కూడా ఓదలట్లేదు. స్థానిక శాసనసభ్యులు దుర్గం చిన్నయ్య మీకు ఈ అవినీతితో సంబంధం ఉంటే సైలెంట్‌గా ఉండండి మీకు ఎలాంటి సంబంధం లేకపోతే మాత్రం వెంటనే మీరు కలెక్టర్‌ను విచారణ కోసం ఆదేశించాలని, వాళ్ళు ఏ పార్టీ అయినా కూడా వాళ్ళని వెంటనే చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని లేని యెడల ప్రజలు మీకూడా ఇందులో భాగం ఉందని ప్రజలు అనుకుంటారు, కాబట్టి మీరు ప్రజల వైపు ఉంటారా లేక మీ నాయకుల వైపు ఉంటారో మీరు ఏ నిర్ణయం తీసుకున్న ప్రజలు మిమ్మల్ని చూస్తారని అన్నారు. ఒక మాజీ ప్రజాప్రతినిధి వాళ్ల భార్య పేరు మీద దాదాపు 10 చెక్కులు వచ్చాయని, ఇంకొకరు ఆరోగ్య శ్రీ పథకం ద్వారా ఉచిత చికిత్స తీసుకొని మళ్ళీ సీఎం రిలీఫ్ ఫండ్ కూడా తీసుకున్నారు అని, అలాగే ఇంట్లో ప్రభుత్వ ఉద్యోగం ఉన్న కూడా సీఎం రిలీఫ్ ఫండ్ ఎలా వచినచందో, వారం వ్యవధిలోనే ఒకే పేరు మీద



రెండు చెక్కులు ఎలా వచ్చాయో ప్రజలకి తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గుండా రాజుకుమార్, కొండగోర్ల అంజి, సల్లూరి సమీల్, దుర్గం మహేందర్, షైక్ షారుక్, బోర్లాకుంట ప్రణయ్, దుర్గం ప్రవీణ్, జాడి మల్లేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటో బోల్తా.. పలువురికి గాయాలు

**నేరడిగొండ, ప్రభాతవార్త:**

మండలంలోని వడూర్ గ్రామ రహదారిపై టైర్ పేలడంతో ఆటో బోల్తా పడింది. వడూర్ గ్రామ నుంచి నేరడిగొండకు ప్రయాణించే తరుణంలో మార్గ మధ్యలో ఆటో టైర పేలి అదుపు తప్పి రోడ్డు పక్కన గల లోయలో పడింది. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న పలువురికి స్వల్ప గాయాలయ్యాయి. ఇది గమనించిన స్థానికులు వెంటనే స్పందించి క్షతగాత్రులను ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కొంత మంది డ్రైవర్‌లకు లైసెన్స్‌లు లేకున్నా నడుపుతున్నారు. అంతేకాకుండా నాలుగు కిలో మీటర్ల దూరాకి ఒక వ్యక్తికి రూ.20 చొప్పున తీసుకుంటూ అర్హత లేని డ్రైవర్‌లతో ఆటోలను విచ్చలవిడిగా నడుపుతూ ప్రయాణికుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



# కార్యాలయ సిబ్బందికి అవగాహన కార్యక్రమం

**మందమర్రి, ప్రభాతావార్త**

శనివారం మందమర్రి జియం కార్యాలయంలో జూన్5న జరగబోయే ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ రీజినల్ ఆఫీస్ నిజామాబాద్ వారి ఆదేశాలనుసారం సింగరేణి ఆధ్వర్యంలో మందమర్రి ఏరియా జియం కార్యాలయ సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మందమర్రి జనరల్ మేనేజర్ మోహన్ రెడ్డి హాజరై మాట్లాడుతూ, ప్లాస్టిక్ సంచులను వాడకుండా బట్ట సంచులను వాడాలని పర్యావరణ మార్పుకు అనుగుణంగా అలవాట్లను మార్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీబీజికేఎస్ ఉపాధ్యక్షులు మేడిపల్లి సంపత్, ఏ.ఐ.టి.యు.సి నాయకులు సాంబశివరెడ్డి, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, ఎన్విరాల్‌మెంట్ అధికారి ప్రభాకర్, డిజియం(ఐ.ఈ.డి) రాజన్న, డి.జిజయం(ఎఫ్అండ్ఏ) ప్రసాద్, డి.వై.పి.ఎం మైత్రేయ బంధు, జియం ఆఫీస్ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

మంచిర్యాల వార్త

# లారీ బైక్ ఢీ ఒకరి మృతి

**లక్షెట్టిపేట, ప్రభాతవార్త**



లక్షెట్టిపేట పట్టణంలోని ఆంధ్రబోర్ వద్ద శుక్రవారం రాత్రి లారీ బైక్ ఢీ కొన్న ప్రమాదంలో రాగుల మహేష్(32) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానిక ఎస్సై లక్ష్మణ్ తెలిపిన వివరాల మేరకు జన్నారం మండలం రోటిగూడెం గ్రామానికి చెందిన రాగుల మహేష్ మంచిర్యాలలోని ఓ ప్రైవేటు బ్యాంకులో పనిచేస్తున్నాడు. మంచిర్యాలలో నివాసం ఉంటున్నాడు. ఉద్యోగరీత్యా జన్నారంలో పని ముగించుకొని తన మోటార్ సైకిల్ పై తిరిగి మంచిర్యాల వెళుతున్న క్రమంలో ఆంధ్ర బోర్ వద్ద సిమెంట్ ట్యాంకర్ లారీ ఢీకొంది. దీంతో మహేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుడి తండ్రి శంకరయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నాట్లు ఎస్సై పేర్కొన్నారు.

# అనుమానస్పద మృతి

**మందమర్రి, ప్రభాతవార్త**



మామిడిగూడెం ప్రాంతానికి చెందిన లౌడియ సాగర్ అనుమానాస్పదంగా మృతి చెందడం జరిగిందని మృతునికి 21 సంవత్సంములు మృతుని తండ్రి లౌడియా తారాచంద్ చెప్పిన



వివరాల ప్రకారం మృతుడు సాగర్ లారీ క్లీనర్‌గా పనిచేస్తున్నాడని నిన్న రాత్రి సుమారు 8 గంటల ప్రాంతంలో పని ముగించుకుని ఇంటికి వచ్చిన తన కుమారుడికి ఫోన్ వచ్చిందని ఫోన్ మాట్లాడిన తర్వాత నాతో లారీ ఓనర్ డబ్బులు ఇస్తానని చెప్పాడని ఆ డబ్బులు తీసుకొని వస్తానని తన ద్విచక్రవాహనంపై అదే రాత్రి ఇంటి నుండి బయలుదేరడం జరిగిందని ఎంతకి ఇంటికి రాకపోయేసరికి నేను ఫోను చేయగా నా కొడుకు ఫోన్ స్విచాఫ్ రావడం జరిగిందని ఈ రోజు ఉదయం 9 గంటలకు పోలీసు వారు మా చుట్టాల అతనికి ఫోన్ చేసి సాగర్ చనిపోయాడని అతని యొక్క మృతదేహం మంచిర్యాల హాస్పిటల్లో ఉందని అన్నారు. నా కొడుకును లారీ ఓనర్ గిరిబాబు. వాటర్ ప్లాంట్ యజమాని చిట్టి, బొడ్డు బాలాజి, నూనె వెంకటేష్, భోగి వెంకటేష్, అల్లం కుంట గణేష మొదలైన వారు నాకొడుకుని కొట్టి చంపారని మృతుని తండ్రి ఈ రోజు మందమర్రి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా సబ్ ఇన్సెపెక్టర్ చంద్రకుమార్ కేసును నమోదు చేసుకోగా మందమర్రి సిఐ మహేందర్ రెడ్డి కేసును దర్యాప్తు చేస్తున్నారు.

# ఆదిలాబాద్‌లో కాంగ్రెస్ నాయకుల సంబరాలు

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**



రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత అన్నారు. కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలవడంతో శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని వినాయకచౌక్‌లో సంబరాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వంపై విసిగిపోయి ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారన్నారు. ఈకార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు మునిగెల నర్సింగ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చరణ్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సామ రూపేష్‌రెడ్డి పాల్గొన్నారు.

# నిషేధిత నకిలీ పత్తి విత్తనాల సరఫరాను అరికట్టాలి

ఆసిఫాబాద్ రూరల్ , ప్రభాతవార్త :



నిషేధమైన బీజీ-3 (గ్లైసిల్) నకిలీ పత్తి విత్తనాలు విక్రయిస్తున్న వారిపైచర్యలు తీసుకొని రైతుకలు నకిలీ విత్తనాలపై అవగాహన కల్పించాలని బీసి సంక్షేమ సంఘం యువజన నాయకుడు ఆవిడపు ప్రణయ్ కుమార్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రధాన పంటగా దాదాపు 3.50 లక్షల ఎకరాల్లో రైతులు పత్తిని సాగుచేస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో కొందరు అక్రమార్కులు అడ్డదారిలో డబ్బులు సంపాదించాలనే దురుద్దేశంతో మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ నుండి నిషేధిత బీసి-3 నకిలీ పత్తి విత్తనాలు, గడ్డి మందులను దిగుబడి చేసుకొని జిల్లాలో అమాయక రైతులకు అంటకడుతున్నారని ఆరోపించారు. ఈ పత్తి విత్తనాల సాగుతో పాటు గడ్డి మందులు వినియోగంతో భూసారం తగ్గి క్యాన్సర్ కారకాలు భూమిలో పెరుగుతాయని అనేక పరిశోధనలో తేలిందని గుర్తుచేశారు. దీంతో నిపుణుల సూచన మేరకు ఈ నకిలీ పత్తి విత్తనాలు, గడ్డి మందులపై ప్రభుత్వం నిషేధం విధించిందని అభిప్రాయపడ్డారు. ఈ విత్తనాల సాగుతో తాత్కాలికంగా వ్యయం తగ్గినా దీర్ఘకాలికంగా కలిగే నష్టాలే ఎక్కువని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులకు అవగాహన లేకపోవడంతో వ్యాపారులు చెప్పింది విని ఎక్కువగా మోసపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల (మే, జూన్) రోజులే వ్యసాయానికి కీలకమని, రైతులు విత్తనాలు కొనుగోలు చేస్తారని తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకుని జిల్లా పోలీస్ యంత్రాంగం ఎక్కడికక్కడ వాహనాలు తనిఖీలు పకడ్బందీగా చేపట్టే విధంగా రచ్యలు తీసుకోవాలని, ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందాన్ని ఏర్పాటు చేసి విస్తృతంగా తనిఖీలు చేసి గ్రామ స్థాయిలో కార్డన్ సెర్చ్‌లు చేపట్టే విధంగా చర్యలు తీసూోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు సైదం నాగరాజు, బొట్టుపల్లి ప్రశాంత్, మెంగ్రే ఆకాష్, సిరికొండ సాయి కృష్ణ, గడ్డల కరణ్, ఆవిడపు తరుణ్, తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కేసీఆర్ ధ్యేయం

## -జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు

కాగజ్‌నగర్ రూరల్ , ప్రభాతవార్త :



రైతు సంక్షేమమే సీఎం కేసీఆర్ ధ్యేయమని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు అన్నారు. శనివారం కాగజ్‌నగర్ మండలంలోని 12 నెంబర్‌లో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పీ వైస్ చైర్మన్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణలో సీఎం కేసిఆర్ ఐతుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకొచ్చారని తెలిపారు. ఏ గ్రేడ్ ధాన్యం క్వింటాల్‌కు రూ. 2,060, బిగ్రేడ్‌కు రూ. 2,040లకు అందించడం జరుగుతుందని, రైతులు దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని రైతులు దళారులను నమ్మి మోసపోకుండా రైతులు ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ చీపిరిశెట్టి శంకర్, వైస్ ఎంపీపీ స్వదేశ్ శర్మ, ఏడీఏ మనోహర్, కాగజ్‌నగర్ మండల వ్యవసాయాధికారి జి. రామకృష్ణ, ఎంపిటిసి కుమార్, మార్కెట్ కమిటి డైరెక్టర్ రామన్న, నానాజీ, బీఆర్ఎస్ నాయకులు లక్ష్మణ్, సత్తన్న, మల్లేష్, రాజన్న, తిరుపతి, గ్రామస్థులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై గ్రామీణ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## - కాగజ్‌నగర్ రూరల్ సీఐ నాగరాజు

కాగజ్‌నగర్ రూరల్ , ప్రభాతవార్త :



గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కాగజ్‌నగర్ రూరల్ సీఐ నాగరాజు అన్నారు. శుక్రవారం రాత్రి కాగజ్‌నగర్ మండలంలోని అందవెల్లి గ్రామంలో పోలీసు కళాజాత బృందం ఆద్వర్యంలో సైబర్ నేరాలు, మూఢనమ్మకాలపై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కాగజ్‌నగర్ రూరల్ సీఐ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని, సైబర్ నేరాలపై ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతీ ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పకుండా ధరించాలని, కారు నడిపేవారు సీటు బెల్టు పెట్టుకోవాలని అన్నారు. నేరాల అదుపుకు ప్రధాన చౌరస్తాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఒక్క సీసీ కెమెరాల వందమంది పోలీసులతో సమానంగా పనిచేస్తుందని అన్నారు. బాల్య వివాహాలు, మూఢ నమ్మకాల నిర్మూళనకు ప్రతీ ఒక్కరు కృషిచేయాలని అన్నారు. ఈస్‌గాం పోలీసుల ఆధ్వర్యంలో గ్రామాల్లో ప్రజలకు కళాజాత బృందం ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈస్‌గాం ఎస్ఐ విక్రమ్, పోలీసు సిబ్బంది నయీం, శంకర్, కళాజాత బృందం, రాజలింగు, శంకర్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# డిగ్రీలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలి

## ... ప్రిన్సిపల్ డి. లక్ష్మినర్సింహం

కాగజ్‌నగర్ , ప్రభాతవార్త :



ఇంటర్ ఉత్తీర్ణులైన విద్యార్థులు డిగ్రీలో చేరడానికి ఈనెల 16 నుండి దోస్త్ వెబ్ సైడ్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.డి.లక్ష్మినర్సింహం తెలిపారు. డిగ్రీలో ప్రవేశాలకు తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఇటీవలే దోస్త్ నోటిఫికేషన్ జారి చేయడం జరిగిందన్నారు. మంగళవారం నుండి దోస్త్ వెబ్‌సైట్ అందుబాటులోకి రానుందని తెలిపారు. ఈ సారి కొత్తగా దోస్త్ మొబైల్ అప్లికేషన్ ద్వారా సైతం రిజిస్ట్రేషన్ చేసుకొనే అందుబాటులోకి రానుందని తెలిపారు. కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జిల్లా స్థాయి దోస్త్ హెల్ప్ లైన్ సెంటర్ ద్వారా విద్యార్థులకు ఎదురయ్యే సాంకేతిక సమస్యలను పరిష్కరించనున్నట్లు ప్రిన్సిపల్ తెలిపారు. అదే విధంగా డిగ్రీలో చేరాలనుకునే విద్యార్థులు నేరుగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీ.ఏ, బీ.కాం, బీఎస్సి, బీ.జడ్.సి గ్రూపులతో పాటు నూతన కోర్సులు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. విద్యార్థులు ఈ విషయంలో 7013607011, 9440194179 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

# ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

## -జిల్లా అదనపు కలెక్టర్ చాహత్‌బాప్ జాయి

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో , ప్రభాతవార్త :

తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) ఆధ్వర్యంలో అందిస్తున్న శిక్షణను అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపట్టిన అర్థమెటిక్, రీజనింగ్ శిక్షణ టాస్క్ కేంద్రంలో సోమవారం నుండి ప్రారంభం కానుందని, వారం రోజుల పాటు కొనసాగే శిక్షణను అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని, మరిన్ని వివరాల కోసం టాస్క్ కేంద్రం నెంబర్ 7993859595లో సంప్రదించాలని తెలిపారు.

కుమురంభీం ఆసిఫాబాద్ వార్త

# కాగజ్‌నగర్‌లో కాంగ్రెస్ నాయకుల సంబరాలు

కాగజ్‌నగర్ , ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ పట్టణంలోని రాజీవ్‌గాంధీ చౌరస్తాలో సిర్పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు రావి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు రావి శ్రీనివాస్ మాట్లాడుతూ రాహుల్‌గాంధీ చేసిన భారత్ జోడో యాత్రలో భాగంగా కర్ణాటకలో కాంగ్రెస్ గెలుపు మొదటి వియజమని తెలిపారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మొబైల్ ఫోన్ రికవరి చేసిన పోలీసులు

సిర్పూర్(టి) , ప్రభాతవార్త :



సిర్పూర్ (టి) మండల కేంద్రానికి చెందిన కామెటే విజయ్ కొన్ని రోజుల క్రితం సెల్‌ఫోన్ పోగొట్టుకోవగా శనివారం ఎస్ఐ దీకొండర మేష్ గౌడ్ ఆద్వర్యంలో పోలీసులు సెల్ ఫోన్‌ను గుర్తించి బాధితుడికి అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సెల్ ఫోన్ పోగొట్టుకున్న బాధితులు తమ సెల్‌ఫోన్‌ల ఐఎంఈఐ నంబర్లతో గుర్తిస్తామని తెలిపారు. ప్రజలు ఎవరైనా తమ సెల్‌ఫోన్ పోగొట్టుకున్నట్లయితే వారు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా అన్ని నెంబర్‌ను సంబంధిత వెబ్‌సైట్ లోకి వెళ్లి అందులో పూర్తి వివరాలు పొందుపరచాలని తెలిపారు. అలా చేసినట్లయితే త్వరలో వారి మొబైల్స్‌ని పట్టుకోవడం జరుగుతుందని అన్నారు. సీఈఐఆర్ అప్లికేషన్‌ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# నేడు అంబేద్కర్ విగ్రహావిష్కరణ

వాంకిడి , ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని లక్ష్మినగర్ కాలనీలో వైశాలీ బుద్ధ విహార్ ఆవరణలో ఏర్పాటు చేసిన డా.బీఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని నేడు(ఆదివారం) ఆవిష్కరించనున్నట్లు బౌద్ధ మహాసభ మండల అధ్యక్షుడు జైరాం ఉపే తెలిపారు. ధమ్మ భిక్షు భదంత్ ధమ్మ సారథి (నాగ్‌పూర్) వారిచే విగ్రహావిష్కరణ, పవిత్రాన్ పాఠ్ పూజామహోత్సవము నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. అంబేద్కర్ అనుయాయులు, శ్రామేనేర్లు, బౌద్ధ మహాసభ, సమతాసైనిక్ దళ్ సభ్యులు భారీగా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# బీజేపికి ప్రజల గుణపాఠం

జైనూర్ , ప్రభాతవార్త :



దేశంలో కుల రాజకీయం చేస్తూ సామాన్యులకు ఆర్థికంగా మోయలేని భారాన్ని మోపిస్తున్న బీజేపి పారనఈటకి కర్ణాటక ప్రజలు తగిన గుణపాఠం నేర్పించారని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. శనివారం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు చిన్న భిన్నం చేస్తూ స్వార్ధ రాజకీయాల కోసం దేశానికి ఎంతో నష్టం కలిగిస్తున్న బీజేపి పార్టీ అధికారాన్ని ప్రజలు వ్యతిరేకిస్తున్నారని దీనికి నిదర్శనం కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటితో గెలుపు పొందటమే అన్నారు. దేశ వ్యాప్తంగా బీజేపి వ్యతిరేక గాలులు వీచూన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముఖిద్ అహ్మద్, తౌఫిక్, కోటేష్, షేక్ ఇస్లాం, మందాడి లింగు, గాఫర్, ఆనంద్, భీంరావు, తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను అన్ని విధాలుగా ఆదుకుంటాం

**- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత**

జైనథ్, ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను అన్ని విధాలుగా ఆదుకుంటామని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత అన్నారు. మండలంలోని కరంజి గ్రామంలో బాధిత కుటుంబానికి శనివారం బీమా చెక్కును ఆమె అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో ఉద్యమం ద్వారా సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే ప్రజలను, రైతులను పార్టీ కార్యకర్తలను అన్ని విధాలుగా ఆదుకుంటామని అన్నారు. ఇటీవల కరంజి గ్రామానికి చెందిన పార్టీ నాయకులు కల్వల్‌వార్ గణపతి అనారోగ్యంతో మృతి చెందారని, కాంగ్రెస్ పార్టీ తరపున రూ. 2లక్షల బీమా చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు అందజేశామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మునిగిల నర్సింగ్, బిక్కి గంగన్న, కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సామ రమేష్‌రెడ్డి, నాయకులు గండ్రత్ ఆశన్న, కన్య ప్రభాకర్‌రెడ్డి, గంగన్న, వినోద్‌లతో పాటు కార్యకర్తలు ఉన్నారు.

# ప్రభుత్వం జొన్న పంటను వెంటనే కొనుగోలు చేయాలి

**-బీజేపీ రాష్ట్ర నాయకురాలు సుహాసినిరెడ్డి**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



రైతులు పండించిన జొన్న పంటను వెంటనే ప్రభుత్వం కొనుగోలు చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుహాసినిరెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో ఆమె నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. జిల్లాలో రబీలో రైతులు పండించిన జొన్న పంటను కొనుగోలు చేస్తామని బీఆర్ఎస్ నేతలు ప్రగల్భాలు పలకడమే తప్ప పరిష్కారం చూపడం లేదని మండిపడ్డారు. ఏడాది రబీ సీజన్‌లో జిల్లాలో 35 వేల ఎకరాల్లో రైతులు జొన్న పంటను పండించారన్నారు. ఎకరాకు 15 నుంచి 20 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని తెలిపారు. అలాగే 5 క్వింటాళ్ల నిబంధనను తొలగించి రైతుల నుంచి ప్రతి గింజ కొనాలని, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి వేరు శనగ, నువ్వుల పంటను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు అశోక్‌రెడ్డి, తోకల నరేష్; అశాంత్ పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించడంలో ఆదిలాబాద్ మున్సిపాలిటీ విఫలం

**-బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల శంకర్**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



ఆదిలాబాద్ పట్టణంలోని ప్రజా సమస్యలను పరిష్కరించడంలో మున్సిపాలిటీ పూర్తిగా విఫలమైందని బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల శంకర్ అన్నారు. శనివారం ఉదయం పట్టణంలోని పలు కాలనీల్లో పర్యటించారు. అనంతరం ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. పట్టణంలోని రవీంద్రనగర్ లాంటి కాలనీలో పరిస్థితి ఇలా ఉంటే మురికి వాడలో శివార్లలో పరిస్థితి ఇంకా ఎంత ఘోరంగా ఉంటుందో ఆలోచించండి అన్నారు. పట్టణంలోని రవీంద్రనగర్‌లో ఎమ్మెల్యే ఇంటికి 400 మీటర్ల దూరంలో ఉన్న ఒక గల్లీలో మురుగునీరు కాలువలు దాటి రోడ్డుపై ప్రవహిస్తుందన్నారు. వేసవికాలంలో ఈ పరిస్థితి ఉంటే రాబోయే వర్షాకాలంలో ఎలా ఉంటుందని ప్రశ్నించారు. జిల్లా అడిషనల్ కలెక్టర్ ఈవిషయంపై స్పందించి అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు.

## బైరి సోని ఆత్మకు శాంతి చేకూరాలని కొవ్వొత్తుల ర్యాలీ

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



వరంగల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని రంగాపురం జూనియర్ పంచాయతీ కార్యదర్శి బైరి సోని ఆత్మకు శాంతి చేకూరాలని ఆదిలాబాద్ జేపీఎల్‌ల ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. వారికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సుహాసినిరెడ్డి మద్దతు తెలిపారు. పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద కొవ్వొత్తుల వెలిగించి నివాళులర్పించారు. ఈసందర్భంగా సుహాసినిరెడ్డి మాట్లాడారు. జేపీఎస్‌ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. సోని కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు.

## తెర్వి కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు అనిల్ జాదవ్

నేరడిగొండ, ప్రభాతవార్త:

మండలంలోని పెద్ద బుగ్గారం గ్రామంలో జాదవ్ చందు వారి అమ్మగారు ఇటీవల మృతి చెందారు. ఈవిషయం తెలుసుకున్న అనిల్ జాదవ్ శనివారం తెర్వి కార్యక్రమానికి హాజరై ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట ఎంపీపీ రాథోడ్ సజన్ వసంత ఉన్నారు.

## బాధిత కుటుంబానికి బలరాం జాదవ్ పరామర్శ

నేరడిగొండ, ప్రభాతవార్త:



మండలంలోని సావర్గాం గ్రామానికి చెందిన మద్దెల రాజన్న మృతి చెందారు. ఈవిషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మరణానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట గ్రామస్తులు ఉన్నారు.

## విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో విద్యార్థినికి సన్మానం

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



మండలంలోని పిప్పల్ కోటి గ్రామానికి చెందిన రెనికుంట్ల లక్ష్మీ శ్రీనివాస్ దంపతుల కుమార్తె అయిన రెనికుంట్ల మానస పదో తరగతి పరీక్షల్లో 9జీపీ సాధించింది. ఈసందర్భంగా శనివారం ఆదిలాబాద్ విశ్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో విద్యార్థిని సన్మానించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర గౌరవాధ్యక్షుడు పడకంటి కిష్టయ్య, జిల్లా అధ్యక్షుడు సామనపెల్లి నర్సిములు, ప్రధాన కార్యదర్శి మీసాల స్వామి, కోశాధికారి దశరథ్ ఉన్నారు.

ఆదిలాబాద్ వార్త
మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్

## కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు జైనథ్ కార్యకర్తల సంబరాలు

జైనథ్, ప్రభాతవార్త:



దేశంలోని కర్ణాటక రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పర్టీ అత్యధిక సీట్లు సాధించి విజయకేతనం ఎగురవేసింది. దీంతో శనివారం మండల కేంద్రంలోని ఆయా గ్రామాలతో పాటు మండల కేంద్రమైన జైనథ్‌లో కాంగ్రెస్ పార్టీ, నాయకులు, కార్యకర్తలు టపాసులు పేల్చి స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఓబీసీ మండల అధ్యక్షులు పిడుగు స్వామి యాదవ్ దేశంలో రాబోయే సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని దీమా వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో సత్నాల ప్రాజెక్టు మాజీ చైర్మన్ అల్లూరి అశోక్‌రెడ్డి, జైనథ్ ఎంపీటీసీ కొడిచెర్ల సుదర్శన్, నాయకులు నారకట్ల వెంకన్నయాదవ్, సామ సతీస్‌రెడ్డి, బద్ధం సురేష్‌రెడ్డి, గఫర్ అప్సర్, సాయిలతో పాటు జైనథ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

జైనథ్, ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు లింగన్న తల్లి ఇటీవల అనారోగ్యంతో మరణిం చారు. ఈవిషయం తెలుసుకున్న బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షుడు పాయల శంకర్ శనివారం జైనథ్ మండలంలోని సుందరగిరి గ్రామానికి చేరుకొని మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలను అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు కటకం రాందాస్, ఉపాధ్యక్షులు పోతరాజు రమేశ్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బతో ఉపాధి హామీ కూలీ మృతి

ఉట్నూర్, ప్రభాతవార్త:

మండలంలోని లక్కారం గ్రామ పంచాయతీలో కేబీనగర్‌కు చెందిన సురేష్ ఉపాధి హామీ కూలీ పని చేయడానికి వెళ్లినప్పుడు వడదెబ్బకు గురై



మృతి చెందారు. ఈవిషయం తెలుసుకొని బీఆర్ఎస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నాయకురాలు జాదవ్ సుమన్‌బాయి వెళ్లి ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఆయన వెంట జాదవ్‌రవి, వెంకటేష్, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ

బోథ్, ప్రభాతవార్త:

మంలంలోని బిర్లాగొంది గ్రామానికి చెందిన యూత్ అధ్యక్షులు అనిల్ తండ్రి రాథోడ్ భీంజి మృతి చెందారు. ఈవిషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మరణానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట భీంరావు, బత్తిని శ్యామ్‌సుందర్, ప్రవీన్ పాల్గొన్నారు.

# కర్ణాటకలో కాంగ్రెస్ గెలుపు పట్ల సంబరాలు

చందుర్తి, ప్రభాతవార్త :



కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీతో విజయం సాధించడం పట్ల చందుర్తి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి, జడ్పీటీసీ నాగం కుమార్ ఆధ్వర్యంలో శనివారం స్వీట్లు పంపిణీ చేసి టపాసులు పేల్చి సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి మత రాజకీయాలను ప్రజలు విశ్వసించలేక తిప్పి కొట్టారన్నారు. తెలంగాణలో సీఎం కేసీఆర్ అమలు కానీ హామీలపై, బిజెపి మత రాజకీయాలను తిప్పికొట్టి కాంగ్రెస్ అధికారంలోకి తీసుకువస్తామని ధీమా వ్యక్తం చేశారు. కర్ణాటకలో బిజెపి మత రాజకీయాలను తిప్పికొట్టి కాంగ్రెస్‌ను అక్కడ ప్రజలు గెలిపించారన్నారు. కర్ణాటకలో లాగే ఐక్యంగా ఉండి తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి తీసుకువస్తామన్నారు. తెలంగాణలో కూడా కర్ణాటక ఫలితాలే ఉత్పన్నమ వుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మర్రిగడ్డ సర్పంచ్ నేతికుంట జలపతి, జోగాపూర్ ఎంపిటిసి మ్యాకల గణేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సంతపూరి బాలు, నాయకులు బొజ్జ మల్లేశం, ఇందూరి మధు, పులి సత్యంగౌడ్, రాజశేఖర్‌గౌడ్, ప్రసాద్, కనకరాజు, గొట్టె ప్రభాకర్, దారం చంద్రం, బాణాల రవీందర్‌రెడ్డి, దూది శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గోరంటాల అటవిలో బేస్ క్యాంప్

**- చెట్లను నరకకుండా పర్యవేక్షణ**

గంభీరావుపేట, ప్రభాతవార్త :

నిబంధనలకు విరుద్ధంగా నరుకుతున్న చెట్లను నియంత్రించేందుకు గంభీరావుపేట మండలం గోరంటాల అటవీ ప్రాంతంలో ఫారెస్ట్ అధికారులు బేస్ క్యాంప్ ఏర్పాటు చేశారు. అటవీ ప్రాంతంలో పెరిగిన చెట్లను కొంతమంది వ్యక్తులు గత నాలుగు రోజులుగా నరుకుతుండగా చెట్లను రక్షించే క్రమంలో ఐదుగురు సిబ్బందితో అటవీ ప్రాంతంలో బేస్ క్యాంప్ ఏర్పాటు చేసినట్లు శనివారం మండల బీట్ అధికారి రమేష్ తెలిపారు. రేయింబవళ్లు చెట్లను రక్షించే క్రమంలో తమ సిబ్బంది పనిచేస్తున్నట్లు తెలిపారు. ఇకపోతే ఒకవైపు క్యాంపు ఏర్పాటు చేసి చెట్లను రక్షించే ప్రయత్నం సిబ్బంది చేస్తుండగా మరోవైపు చెట్లను నరికేందుకు కొంతమంది వ్యక్తులు అటవీ ప్రాంతం వైపు వెళుతున్నట్లు సమాచారం. ఉపాధిహామీ పథకంలో ఎంతో కష్టపడి నాటిన మొక్కలు పెరిగిన క్రమంలో వాటిని కొంతమంది వ్యక్తులు నరికివేయడం దారుణమని ప్రాంత గ్రామస్తులు మండిపడుతున్నారు. అటవిని కాపాడుకోవాల్సింది పోయి పెరిగిన చెట్లను నరికితే ఉపేక్షించేది లేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా పెరిగిన చెట్లను నరకడం మానుకోవాలని కోరుతున్నారు.

# 24 గంటల్లో విధుల్లోకి తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం

**- మండల యాదవ సంఘం అధ్యక్షుడు బండి దేవేందర్ యాదవ్**

తంగళపల్లి, ప్రభాతవార్త :



తంగళపల్లి మండల కేంద్రంలో యాదవ సంఘం మండల అధ్యక్షుడు బండి దేవేందర్ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం యాదవ సంఘం నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బండి దేవేందర్ యాదవ్ మాట్లాడుతూ ఎస్ఐ అనిల్ యాదవ్‌ను సస్పెండ్ చేయడం కరెక్ట్ కాదని పేర్కొన్నారు. నిజానిజాలు తెలుసుకోకుండా ఓ అధికారిని సస్పెండ్ చేయడం ఏంటని ప్రశ్నించారు. విచారణ చేయకుండా విధుల నుండి తొలగించడం హేయమైన చర్య అని మండిపడ్డారు. ఎస్ఐ అనిల్ జగిత్యాల జిల్లాలో పనిచేసిన మంచి పనులు అక్కడి ప్రజలందరికీ తెలుసని వెల్లడించారు. అలాంటి వ్యక్తిని నిర్దాక్షిణ్యంగా సస్పెండ్ చేయడం సరికాదని, యాదవులను అణచివేసే కుట్రలు చేస్తే సహించేది లేదని తెలిపారు. ఎస్ఐ అనిల్‌ను 24 గంటల్లో విధుల్లోకి తీసుకోవాలని లేకుంటే పల్లె నుండి పట్నం దాక పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో మండల యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి మందాటి తిరుపతి యాదవ్, మోతె మహేష్ యాదవ్, బండ అంజయ్య యాదవ్, కోశాధికారి గోగు మల్లేష్ యాదవ్, వర్కల మల్లేష్ యాదవ్, తిరుపతి యాదవ్, శ్రీనివాస్, దొంతుల చంద్రం యాదవ్, సాయి యాదవ్, బొప్పన కరుణాకర్ యాదవ్, జక్కుల కొమురయ్య యాదవ్, సింగర్‌వేణి లచ్చయ్య యాదవ్, భాస్కర్ యాదవ్ తదితరులు ఉన్నారు.

# కర్ణాటక ఫలితాలే తెలంగాణలో రిపీట్

**- మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జలగం ప్రవీణ్**

తంగళపల్లి, ప్రభాతవార్త :



కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం పట్ల తంగళపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ నాయకులు టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ మాట్లాడుతూ దేశ ప్రజలలో మార్పు మొదలైందని అన్నారు. భారత్ జోడో యాత్రతో రాహుల్ గాంధీ దేశ ప్రజలందరినీ సంఘటితం చేశారని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ప్రతి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడానికి ఇది నాంది అన్నారు. బిజెపి పార్టీని కన్నడ ప్రజలు తన్ని తరిమిర్రు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా కర్ణాటక సీన్ రిపీట్ కాక తప్పదని వెల్లడించారు. రాహుల్ గాంధీ, రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ప్రతిఒక్క కాంగ్రెస్ కార్యకర్త కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కష్టపడాలని తెలిపారు. అనంతరం రాహుల్‌గాంధీ రేవంత్‌రెడ్డిలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, యూత్ నాయకులు తదితరులు

# ఘనంగా యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షుని జన్మదిన వేడుకలు

తంగళపల్లి, ప్రభాతవార్త :

తంగళపల్లి మండలంలోని పద్మనగర్‌లో వున్న శ్రీనివాస చారిటబుల్ ట్రస్టు వృద్ధాశ్రమంలో అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బాబురావు యాదవ్ జన్మదినాన్ని పురస్కరించుకొని వృద్ధులకు శనివారం జిల్లా యాదవ సంఘం నేతలు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబురావు యాదవ్ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు ఏటీ యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర నాయకులు వీరవేణి మల్లేష్ యాదవ్, యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు ఆసరి బాలరాజు యాదవ్, ఉపాధ్యక్షులు మిరాల శ్రీనివాస్ యాదవ్, వాశం మల్లేశం యాదవ్, మహేందర్ యాదవ్, మల్లికార్జున యాదవ్, జడల రవీందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబానికి మహేశ్వర్‌రెడ్డి పరామర్శ

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అభిమాని అయిన



లక్ష్మణచాంద మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన బైరి నరేష్ ఇటీవల మృతిచెందడంతో వారికి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను మహేశ్వర్‌రెడ్డి పరామర్శించారు. బాధిత కుటుంబ సభ్యులతో మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ అధైర్యపడవద్దని, తమ కుటుంబానికి అండగా ఉంటామని భరోసానిచ్చారు. మహేశ్వర్‌రెడ్డి వెంట జిల్లా, మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# లీకు బాగయ్యేదెప్పుడు...

సిరిసిల్ల అర్బన్, ప్రభాతవార్త :



చంద్రంపేట ఎక్స్‌రోడ్డు వద్ద సిరిసిల్ల ప్రధాన రహదారిపై గత కొన్ని నెలలుగా మిషన్ భగీరథ పైప్ లీకు కావడంతో భారీగా నీరు రోడ్డుపై నిల్వ ఉండి మురికి కూపంలా తయారైంది. ఇక్కడే ఉన్న దుకాణాల్లోకి వెళ్లాలంటే ఇబ్బందికరంగా ఉంది. గుంతను పూడ్చడానికి రాక్ డస్ట్ పోసినప్పటికీ దానిని చదును చేయలేదు. నీటి గుంతలో చెత్తా చెదారం పేరుకుపోయి మురికి కూపంలా తయారైంది. పైప్‌లైన్ లీకేజీ బాగు చేయాలని వాహనదారులతో పాటు దుకాణదారులు కోరుతున్నారు.

# గంజాయి కేసులో ముగ్గురి రిమాండ్

తంగళపల్లి, ప్రభాతవార్త :

గంజాయి సేవిస్తూ పట్టుబడిన కేసులో ముగ్గురు వ్యక్తులను రిమాండ్ చేసి తహసీల్దార్ సమక్షంలో పంచనామా నిర్వహించినట్లు తంగళపల్లి ఎస్ఐ లక్ష్మారెడ్డి తెలిపారు. మండలంలోని మండేపల్లి గ్రామంలో కేసీఆర్ నగర్ సమీపంలో ముగ్గురు వ్యక్తులు మస్పేట గణేష్, రాందిన్ అమర్నాత్, గుగులోతు నితిన్ అనే ముగ్గురు వ్యక్తులు గంజాయి సేవిస్తూ పట్టుబడగా సీఐ ఉపేందర్ ఆధ్వర్యంలో వారిని తహసీల్దార్ సమక్షంలో పంచనామా నిర్వహించి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. వీరికి గంజాయి సరఫరా చేసిన వ్యక్తి పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఈ దాడుల్లో కానిస్టేబుళ్లు ఎండీ ఫరూఖ్, శ్రీనివాస్, హోంగార్డు తిరుపతి పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న నాస్కాబ్ చైర్మన్

**- చిన్నారులను ఎత్తుకొని అప్యాయంగా పలకరిస్తూ...**

గంభీరావుపేట, ప్రభాతవార్త :



గంభీరావుపేట మండలం లింగన్నపేట నర్మాల గ్రామాలలోని శ్రీనివాసరావు కూతురి వివాహం రమేష్ కూతురు వివాహ వేడుకల్లో శనివారం నాస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. అక్కడ వివాహ వేడుకల్లో ఉన్న ఇద్దరు చిన్నారులను రవీందర్‌రావు కొద్దిసేపు ఎత్తుకొని వారిని ఆప్యాయంగా పలకరించారు. ఆయన వెంట సెస్ డైరెక్టర్ గౌరనేని నారాయణరావు, బిఆర్ఎస్ మండలశాఖ అధ్యక్షులు పాపగారి వెంకటస్వామిగౌడ్, నర్మాల సర్పంచ్ ఎడబోయిన రాజు, నాయకులు రాజేందర్, పిట్ల శ్రీమతి తదితరులు పాల్గొన్నారు.

# బైరి సోని జూనియర్ పంచాయతీ సెక్రెటరీ ఆత్మహత్య ప్రభుత్వ హత్యే

**- బీఎస్పీ జిల్లా అధ్యక్షులు గడుగు మహేందర్**

<u>ఆదిలాబాద్, ప్రభాతవార్త:</u>

గత 15 రోజులుగా జూనియర్ పంచాయతీ సెక్రటరీలు తమ ఉద్యోగాలు క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ సమ్మె చేస్తున్నప్పటికీ వాళ్ల డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించకుండా ఉద్యోగులను ఆందోళనకు గురి చేసే ప్రకకటనలు చేస్తూ, ఉద్యోగాల్లో చేరకుంటే తొలగిస్తామని పంచాయతీరాజ్ మంత్రి మాట్లాడడం వల్ల ఆందోళనకు గరైన జూనియర్ పంచాయతీ సెక్రటరీలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని బీఎస్పీ జిల్లా అధ్యక్షులు గడుగు మహేందర్



అన్నారు. శనివారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ భవనంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వరంగల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని రంగాపూర్ గ్రామ జూనియర్ పంచాయతీ సెక్రటరీ శుక్రవారం ఆత్మహత్య చేసుకోవడం బాధా కరమన్నారు. ఈ ఆత్మహత్య ప్రభుత్వ హత్య అని బీఎస్పీ భావి స్తుందన్నారు. ఈ కుటుంబానికి ప్రభుత్వం వెంటనే ఒక కోటి రూపా యల ఎక్స్‌గ్రేషియా చెల్లించా లని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి ఆదు కోవాలని, అదేవిధంగా పదివేల మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆదిలాబాద్ అసెంబ్లీ అధ్యక్షులు మెస్రం మీనా, ఆదిలాబాద్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు మ్యాన సురేష్, బోథ్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ సృజన్ పాటిల్ పాల్గొన్నారు.

# రైతులకు నష్టం వాటిల్లకుండా కొనుగోలు

**-జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) డి. మధుసూదన్ నాయక్**

<u>మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త</u>


**మొదటి పేజి తరువాయి :** ప్రభుత్వం ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా మద్దతు ధర చెల్లించి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) డి.మధుసూదన్ నాయక్ అన్నారు. శనివారం జిల్లాలోని జైపూర్ మండలంలోని టేకుమట్లలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, జైపూర్‌లో డి.సి.ఎం.ఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను మంచిర్యాల ఆర్‌డివో దాసరి వేణుతో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు నష్టం కలగకుండా ప్రభుత్వమే వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేస్తుందని, ఈ క్రమంలో ధాన్యం విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతుల సౌకర్యార్థం త్రాగునీరు, నీడ ఇతర సౌకర్యాలు కల్పించాలని, గన్ని సంచులు, టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి రైతులకు టోకెన్లను జారీ చేయాలని, పంపిణీ చేసిన టోకెన్ ప్రకారంగా తేది, సమయానికి వచ్చే రైతులకు వివరించాలని, ధాన్యం విక్రయానికి వయోవృద్ధులు, దివ్యాం గులు వచ్చినట్లయితే ముందుగా ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. నిబంధనల ప్రకారం



నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, తేమ శాతం 17 కంటే ఎక్కువ లేకుండా ధాన్యం సంచులు ఉండాలని, రైతులకు కొనుగోలు పత్రాలు ఇవ్వాలని తెలిపారు. సీనియరిటి రిజిస్టర్ తప్పనిసరిగా నిర్వహించాలని, రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే పూర్తి వివరాలను ట్యాబ్‌లలో నమోదు చేయాలని, కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించిన రైతుల ఖాతాలలో సంబంధిత డబ్బులు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం జిల్లాలోని జైపూర్ మండలంలోని జయలక్ష్మి రైస్ మిల్, వరలక్ష్మి రైస్ మిల్లులను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మట్లాడుతూ రైస్‌మిల్లులకు కేటాయించిన వరిధాన్యం లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులు, రైస్‌మిల్లర్ల సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. కేంద్రాలలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని గన్నీ సంచులలో నింపి ట్యాగింగ్ చేసిన రైస్‌మిల్లులకు ఎప్పటికప్పుడు తరలించడం జరుగుతుందని తెలిపారు. రైస్‌మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని వేగంగా దిగుమతి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్ర మంలో తహసిల్దార్, సంబంధిత అధికారులు, వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు, రైస్‌మిల్లుల నిర్వాహకులు పాల్గొన్నారు.

## ఇంటర్‌లో స్టేట్ ర్యాంకు సాధించిన విద్యార్థినిలకు మంత్రి అభినందనలు

<u>నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :</u>



ఇటీవల విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాలలో స్టేట్, జిల్లా ర్యాంకులు సాధించిన విద్యార్థులకు రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి శనివారం తన స్వగృహంలో పుష్పగుచ్చం అందజేసి, శాలువతో ఘనంగా సన్మానించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాలలో ఓ జూనియర్ కళాశాలలో స్టేట్ సెకండ్ ర్యాంకు సాధించిన విద్యార్థులకు మంత్రి అభినందించారు. ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థులకు, వారి తల్లితండ్రులకు కూడా పుష్పగుచ్చం అందజేసి సన్మానించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ నిర్మల్ జిల్లా నుంచి స్టేట్ మొదటి ర్యాంకు సాధించడం చాలా గర్వించదగ్గ విషయమని, రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత చదువులు చదివి గొప్పస్థాయిలో ఉండాలని, జిల్లాకు మంచిపేరు తీసుకు రావాలని మంత్రి ఆకాంక్షిఆంచారు.

## నిషేధిత నకిలీ పత్తి విత్తనాల సరఫరాను అరికట్టాలి

<u>ఆసిఫాబాద్ రూరల్ , ప్రభాతవార్త :</u>



నిషేధమైన బీజి-3 (గ్లైసిల్) నకిలీ పత్తి విత్తనాలు విక్రయిస్తున్న వారిపైచర్యలు తీసుకొని రైతుకలు నకిలీ విత్తనాలపై అవగాహన కల్పించాలని బీసి సంక్షేమ సంఘం యువజన నాయకుడు ఆవిడపు ప్రణయ్ కుమార్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రధాన పంటగా దాదాపు 3.50 లక్షల ఎకరాల్లో రైతులు పత్తిని సాగుచేస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో కొందరు అక్రమార్కులు అడ్డదారిలో డబ్బులు సంపాదించాలనే దురుద్దేశంతో మహారాష్ట్ర, ఆంధ్రప్రదేవ్ నుండి నిషేధిత బీసి-3 నకిలీ పత్తి విత్తనాలు, గడ్డి మందులను దిగుబడి చేసుకొని జిల్లాలో అమాయక రైతులకు అంటకడుతున్నారని ఆరోపించారు. ఈ పత్తి విత్తనాల సాగుతో పాటు గడ్డి మందులు వినియోగంతో భూసారం తగ్గి క్యాన్సర్ కారకాలు భూమిలో పెరుగుతాయని అనేక పరిశోధనలో తేలిందని గుర్తుచేశారు. దీంతో నిపుణుల సూచన మేరకు ఈ నకిలీ పత్తి విత్తనాలు, గడ్డి మందులపై ప్రభుత్వం నిషేధం విధించిందని అభిప్రాయపడ్డారు. ఈ విత్తనాల సాగుతో తాత్కాలికంగా వ్యయం తగ్గినా దీర్ఘకాలికంగా కలిగే నష్టాలే ఎక్కువని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులకు అవగాహన లేకపోవడంతో వ్యాపారులు చెప్పింది విని ఎక్కువగా మోసపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల (మే,జూన్) రోజులే వ్యసాయానికి కీలకమని, రైతులు విత్తనాలు కొనుగోలు చేస్తారని తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకుని జిల్లా పోలీస్ యంత్రాంగం ఎక్కడికక్కడ వాహనాలు తనిఖీలు పకడ్బందీగా చేపట్టే విధంగా రచ్యలు తీసుకోవాలని, ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందాన్ని ఏర్పాటు చేసి విస్తృతంగా తనిఖీలు చేసి గ్రామ స్థాయిలో కార్డన్ సెర్స్‌లు చేపట్టే విధంగా చర్యలు తీసోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు సైదం నాగరాజు, బొట్టుపల్లి ప్రశాంత్, మెంగ్రే ఆకాష్,సిరికొండ సాయి కృష్ణ, గడ్డల కరణ్, ఆవిడపు తరుణ్, తదితరులు పాల్గొన్నారు

## కలుషిత ఆహారం తిన్న పలువురికి అస్వస్థత

<u>తిర్యాని,ప్రభాతవార్త:</u>



తిర్యాని మండలకేంద్రంలో శుక్రవారం నిర్వహించిన వార సంతలో ఓ మిర్చి బండి వద్ద మిర్చి బజ్జీలు,పునుగులు తిన్న పలు గ్రామాల ప్రజలు అస్వస్థతకు గురయ్యారు. కాగా శుక్రవారం రాత్రి నుండి వాంతులు,విరోచనాలు కావడంతో వారు తిర్యాని వైద్యశాలకు వచ్చి చికిత్స పొందుతున్నారు. కాగా తిర్యాని వైద్యాధికారి హర్షవర్ధన్ మాట్లాడుతూ కలుషిత ఆహారం కారణంగానే వీరు అస్వస్థతకు గురయ్యారన్నారు. శనివారం వరకు చిన్నపిల్లలు పెద్దలు మొత్తం 60మంది వరకు వాంతులు, విరోచనాలతో బాధపడుతూ వైద్యశాలకు రావడం జరిగిందన్నారు. వారందరికి చికిత్సలు అందించడం జరిగిందన్నారు. ఈ సందర్బంగా అస్వస్థతకు గురైన వారు మాట్లాడుతూ తాము శుక్రవారం సంతలో తాండూర్ నుండి వచ్చి ఏర్పాటు చేసిన మిర్చి బండి వ్యాపారి వద్ద మిర్చి బజ్జీలు,పనుగులు తినడం జరిగిందని,శుక్రవారం రాత్రి నుండి వాంతులు,విరోచనాలు అయ్యాయని దీంతో వెంటనే వైద్యశాలకు రావడం జరిగిందన్నారు. కాగా ఆహర పదార్థాలు విక్రయించే వ్యాపారులు నాణ్యత ప్రమాణాలు పాటించేలా ఇలాంటి సంఘటనలు పునారవృతం కాకుండా సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## కుర్ర రమేశ్ మరణం బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటు

**-ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగురామన్న**

<u>జైనథ్, ప్రభాతవార్త:</u>



మండలంలోని కౌట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుర్ర రమేశ్ రోడ్డు ప్రమాదంలో మరణించడం బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటని ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగురామన్న అన్నారు. శనివారం జైనథ్ మండలంలోని కౌట గ్రామానికి ఎమ్మెల్యే జోగురామన్న చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని ఇవ్వాలని బాజీరావు బాబాని వేడుకున్నారు. ఎమ్మెల్యే వెంట ఎంపీపీ మారిశెట్టి గోవర్ధన్, ఆదిలాబాద్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మెట్టు ప్రహ్లాద్, జైనథ్ సహకార సంఘం వైస్ చైర్మన్ కోరెడ్డి ఆనంద్‌రావు, మాజీ ఎంపీటీసీ గంగుల రుక్మన్న, నాయకులు అగర్కర్ రాజు, కోరెడ్డి నర్సింగ్‌లతో పాటు ఆయా గ్రామాల ప్రజలు ఉన్నారు.

## ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య చేతుల మీదుగా ఇంటింటికి ఇండ్ల పట్టాల పంపిణీ

<u>బెల్లంపల్లి, ప్రభాతవార్త</u>



బెల్లంపల్లి నియోజకవర్గం బెల్లంపల్లి పట్టణం 1, 14వ వార్డులో బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఇంటింటికి వెళ్లి లబ్దిదారులకు శాశ్వత ఇండ్ల పట్టాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్వేత-శ్రీధర్, వైస్ చైర్మన్ సుదర్శన్, స్థానిక కౌన్సిలర్లు సంగీత, నారాయణ, ఇతర ప్రజాప్రతినిధులు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.